మా శారద ఆసుపత్రిలో ఉచిత వైద్య శిబిరాలు

వికారాబాద్, ఫిబ్రవరి 26 : ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఉచిత వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు మా శారద ఆసుపత్రి వ్యవస్థాపకుడు డాక్టర్ రాజశేఖర్ సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి శుక్రవారం నిర్వహించే వైద్య శిబిరానికి అదనంగా ఉచిత కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స శిబిరాన్ని కూడా నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఫిబ్రవరి 26 నుంచి మార్చి 3వరకు ఉచిత కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్స ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు ఎన్నేపల్లిలోని మా శారద ఆసుపత్రి ఫోన్ నంబర్లు 94933 19603, 08416 295500 సంప్రదించాలన్నారు.

పేకాటరాయుళ్ల అరెస్టు

యాలాల, ఫిబ్రవరి 26: పేకాట ఆడుతున్న ఐదుగురు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేసిన ఘటన తాండూరు పట్టణంలో సోమవారం చోటుచేసుకున్నది. తాండూరు పట్టణ సీఐ సంతోష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... పట్టణంలోని టీఆర్సీ క్లబ్ సమీపంలో కొందరు పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారం మేరకు దాడులు నిర్వహించి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. వారి వద్ద నుండి రూ.3740ల నగదుతో పాటు నాలుగు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు సీఐ సంతోష్ కుమార్ తెలిపారు.

వైభవంగా కల్యాణం

బషీరాబాద్, ఫిబ్రవరి 26 : మండలంలోని నవంద్గి సంగమేశ్వరాలయంలో సోమవారం శివపార్వతుల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలను సుందరంగా అలంకరించి గ్రామంలో ఊరేగించారు. అనంతరం జరిగిన పార్వతీపరమేశ్వరుల కల్యా ణంలో మాజీ ఎమ్మెల్యే నారాయణరావు కుటుంబ సభ్యులతోపాటు శివస్వాములకు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం లో రోహిత్‌మహారాజ్, ఎంపీటీసీ రేఖాపవన్‌ఠాకూర్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

ఇద్దరికి జైలు శిక్ష, జరిమానా

నవాబుపేట, ఫిబ్రవరి 26 : ఇండ్ల తాళాలు పగులగొట్టి చోరీ చేసిన ఘటన లో ఇద్దరికి కోర్టు జైలుశిక్ష, జరిమానా విధించినట్లు ఎస్ఐ భరత్ భూషణ్ తెలిపారు. నాగరాజ్, రమేశ్‌రాథోడ్‌లు ఇండ్ల తాళాలు పగుల గొట్టి చోరీలు చేస్తున్నా రని.. సోమవారం వికారాబాద్ అదనపు జ్యుడీషి యల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ నిందితులకు ఆరు నెలల జైలుశిక్ష, రూ. పదివేల జరిమానా విధిస్తూ తీర్పు ఇచ్చిందన్నారు.

జర్నలిస్టుపై దాడి హేయమైన చర్య..

దోమ, ఫిబ్రవరి 26 : జర్నలిస్టు శంకర్‌పై దాడి హేయమైన చర్య అని బొంపల్లి మాజీ ఉప సర్పంచ్ రఫీక్ పాషా ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఫోర్త్ ఎస్టేట్‌గా పిలువ బడుతున్న జర్నలిస్టులపై దాడులను బీఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. దాడికి పాల్పడ్డ వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి

తాండూరు రూరల్, ఫిబ్రవరి 26 : ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి అన్నారు. సోమవారం తాండూరు మండలం, బొంకూర్‌లోని శివాలయంలో విగ్రహ పునఃప్రతిష్ఠ కార్యక్రమానికి ఆయన హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని.. పేదల సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నదన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలకు కచ్చితంగా నెరువేర్చుతుందన్నారు. ఇప్పటికే రెండు పథకాలను రేవంత్ ప్రభుత్వం అమలుచేయగా.. మరో రెండు పథకాలను మంగళవారం చేవెళ్లలో జరుగనున్న కార్యక్రమంలో ప్రియాంకగాంధీ ప్రారంభిస్తారని తెలిపారు. నియోజకర్గాభివృద్ధికి కృషి చేస్తానని హామీచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్‌రెడ్డి, రాములు, శ్రీనివాస్, నారాయణరెడ్డి, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బొంకూర్‌లోని శివాలయాన్ని సందర్శించి, పూజలు చేసిన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి.

హామీలను అమలు చేస్తున్నాం

పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

పరిగి టౌన్, ఫిబ్రవరి 26 : ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చుతున్నదని పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. సోమవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ఇచ్చిన హామీల్లో ఇప్పటికే రెండు గ్యారెంటీలను అమలు చేశామని.. మరోరెండు పథకాలను ప్రియాంక గాంధీ చేతుల మీదుగా మంగళవారం చేవెళ్లలో రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభిస్తుందన్నారు. అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన కొనసాగుతున్నదనన్నారు. మంగళవారం చేవెళ్లలో జరుగనున్న భారీ బహిరంగ సభకు నాయకులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో తరలిరావాలని సూచించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పరశురాంరెడ్డి, నాయకులు హన్మంతు, శ్రీను, భీంరెడ్డి, విజయ్‌కుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి

▪ ఘనంగా స్వయం పాలన దినోత్సవం



దుద్యాల ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ విద్యార్థులతో ఉపాధ్యాయులు

ఉపాధ్యాయ విద్యార్థులతో హెచ్ఎం, ఉపాధ్యాయురాలు

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 26 : మండలంలోని దీప్లానాయక్ తండా ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు సోమవారం స్వయం పాలన దినోత్సవాన్ని జరుపుకొన్నారు. విద్యా ర్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి ఆకట్టుకున్నారు. వీరిని పాఠశాల హెచ్ఎం నరేందర్, ఉపాధ్యాయురాలు విజయలక్ష్మీ అభినందించారు. విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్లు అందజేశారు. అలాగే దుద్యాల మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో స్వయం పాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఉపాధ్యాయులుగా వ్యవ హరించిన విద్యార్థులను హెచ్ఎం నెహ్రూచవాన్, ఉపాధ్యాయులు మల్లప్ప, సుధాకర్‌రావు, వెంకటయ్య, శిల్పశ్రీ, శ్రీకాంత్, శ్రీనివాస్, రాములు, పీఈటీ అనిల్‌కుమార్ అభినందించారు.

▪ పేదలకు అండగా వైశ్య ఫెడరేషన్

మహిళలకు కుట్టు మిషన్లు అందిస్తున్న వైశ్య ఫెడరేషన్ ప్రతినిధులు

తాండూరు, ఫిబ్రవరి 26: నిరుపేదలకు ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అండగా ఉంటుందని ఐవీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్‌గుప్తా అన్నా రు. ఆదివారం రాత్రి తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య ఫంక్షన్ హా ల్‌లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ జిల్లా, తాండూరు శాఖ నూతన కార్యవర్గ పదవీప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా జరిగింది. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు కుట్టుమిషన్లు, పుస్తెమెట్టలు, దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గుప్తా, తాండూరు మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న మాట్లాడుతూ సమాజంలోని పేదలను వైశ్య ఫెడరేషన్ ఆదుకుంటున్నదన్నారు. కార్యక్రమంలో ఐవీఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంతోష్‌కుమార్, ఆర్యవైశ్య ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



వికారాబాద్, ఫిబ్రవరి 26: పట్టణంలోని శ్రీ బుగ్గరామలింగేశ్వర స్వామి దేవాలయ ఆవరణలో శివస్వాములు సోమవారం పడి పూజ నిర్వహించారు. వికారాబాద్‌తో పాటు చుట్టు పక్కల గ్రామాల శివస్వాములు హాజరై శివునికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి మంగళ హారతులు, దూపదీప నైవేద్యాలు పెట్టి భక్తి పాటలు పాడారు. వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆనంద్ పాల్గొని స్వామివారికి పూజలు చేశారు. శివస్వాములకు అన్నదానం నిర్వహించారు. దాదాపు 150 మంది వరకు శివస్వాములు పాల్గొన్నారు.

▪ విద్యార్థులకు క్విజ్ పోటీలు..

క్విజ్ పోటీల్లో పాల్గొన్న శిక్షణా ఫౌండేషన్ నిర్వాహకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

కులకచర్ల, ఫిబ్రవరి 26 : చౌడాపూర్ మండలం, మరికల్ గ్రామంలో ని ఉన్నత పాఠశాలలో శిక్షణా ఫౌండేషన్ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మరికల్ కాంప్లెక్స్ పరిధిలో ఉన్న పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా.. ఎంపీపీఎస్ కొత్తపల్లి పాఠశాల విద్యార్థులు విజేతగా నిలిచారు. ఈ సందర్భంగా వారికి నిర్వాహకులు, ఉపాధ్యాయులు ప్రశంసా పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో శిక్షణా ఫౌండేషన్ నిర్వాహకులు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండాలి

రికార్డులను పరిశీలిస్తూ పోలీసులతో మాట్లాడుతున్న పరిగి సీఐ శ్రీనివాస్

కులకచర్ల, ఫిబ్రవరి 26: ప్రజలతో స్నేహపూర్వకంగా ఉండాలని పరిగి సీఐ శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయన కలకచర్ల ఠాణాను తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ప్రతిరోజూ జరిగే క్రైమ్ వివరాలకు రికార్డుల్లో ఎంట్రీ చేయాలని ఎస్ఐ అన్వేశ్‌రెడ్డికి సూచించారు. ఠాణాలో క్రైమ్‌రేటును తగ్గించేందుకు కృషిచేయాలని సూచించారు. చోరీలు జరుగకుండా ప్రతిరోజూ గస్తీ నిర్వహించాలని , విధినిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

అంగన్‌వాడీ హెల్పర్ల ఆందోళన

సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్‌కు వినతి పత్రం

కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న అంగన్‌వాడీ హెల్పర్లు

వికారాబాద్, ఫిబ్రవరి 26: జిల్లాలోని అంగన్‌వాడీ హెల్పర్లకు పాత పద్ధతిలోనే పదోతరగతి ఉన్న వారికి ప్రమోషన్లు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ అన్నారు. సోమవారం వికారాబాద్ కలెక్టరేట్ ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు తమ సమస్యలను పరిష్కరించాలని ధర్నా చేశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో మహిపాల్, ప్రధాన కార్యదర్శి రామకృష్ణ, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి భారతి మాట్లాడుతూ అంగన్‌వాడీ హెల్పర్లు ఐసీడీఎస్ సెంటర్లలో కొన్నేండ్లుగా పనిచేస్తున్నా వారికి కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న హెల్పర్ల పోస్టులను భర్తీ చేయడం తోపాటు పదోతరగతి చదివిన అందరికీ ప్రమోషన్లు, రిటైర్మెంట్ బెనిఫిట్లను రూ.20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ నారాయణరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ హెల్పర్స్ యూనియన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షురాలిగా లక్ష్మి, ఉపాధ్యక్షురాళ్లుగా అనూష, భారతి, ఇంపియాజ్‌బేగం, భగ్యశ్రీ, కవిత, అస్విని, ప్రధాన కార్యదర్శి ఆగమ్మ, సహాయ కార్యదర్శులు శారద, శమల, అనిత, లక్ష్మి, లలిత, మమత, భారతి, కమిటీ సభ్యులుగా సంతోష ,శ్యామల, రాజశ్రీ, యాదమ్మ, బలమణి, బసమ్మ, మేఘమాల, తిరుపతమ్మ, రేణుక, లక్ష్మి, మంగమ్మ, సుజాత, వెంకటమ్మ, లక్ష్మి ఉన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకురాలు బేబీ, బుస చంద్రయ్య పాల్గొన్నారు.

▪ చురుగ్గా సీసీ రోడ్ల నిర్మాణం

బొంరాస్‌పేట, ఫిబ్రవరి 26 : జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో మండలానికి మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణం చురుగ్గా కొనసాగుతున్నది. మండలానికి రూ.7 కోట్ల విలువైన సీసీ రోడ్లు మంజూరుకాగా వాటిని గ్రామాల్లో ప్రారంభిస్తున్నారు. మదన్‌పల్లితండాకు రూ.10 లక్షలతో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణాన్ని సోమవారం కాంగ్రెస్ నాయకుడు శంకర్ నాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో తండా ప్రజలు పాల్గొన్నారు.

యాలాల, ఫిబ్రవరి 26: యాలాల మండలం కమాల్‌పూర్ గ్రామంలో ఎమ్మెల్యే ప్రత్యేక నిధుల నుంచి ముంజూరైన రూ. 8 లక్షలతో నిర్మి స్తున్న సీసీ రోడ్డు పనులను మాజీ సర్పంచ్ బస్వరాజ్ మాజీ ఉప సర్పంచ్ రామచందర్‌తో కలసి సోమవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ నిధుల కోసం తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డిని సంప్రదించగా వారు వెంటనే నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు.

ఉపాధి కూలీలకు సూచనలు..

వికారాబాద్, ఫిబ్రవరి 26 : వికారాబాద్ మండల పరిధిలోని పులుసు మామిడి గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో సోమవారం వికారాబాద్ ఎంపీడీవో వినయ్‌కుమార్ సమావేశమై సలహాలు, సూచనలు చేశారు. ఉపాధి హామీ కూలీలు ఉదయం ఆహారం తిని రావాలన్నారు. అదే విధంగా ఎండలు ఎక్కువగా ఉన్నందున రెండు లీటర్ల నీటిని వెంట తెచ్చుకోవాలని సూచించారు. ఫీల్డ్ అసిస్టెంట్ సూచించిన మేరకు పనులు చేపడితే రూ. 272లు కూలీలకు అందే విధంగా చూస్తామన్నారు. వీరితో పాటు గ్రామ ప్రత్యేక అధికారి, వ్యవసాయాధికారి జ్యోతి, పంచాయతీ కార్యదర్శి రాము లు, సుమారు 40 మంది ఉపాధి హామీ కూలీలు ఉన్నారు.

ప్రకృతి సేద్యంపై అవగాహన పెంచుకోవాలి

రైతులకు అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపల్ సైంటిస్టు డాక్టర్ శ్రీనివాస్

హయత్‌నగర్, ఫిబ్రవరి 26: ప్రకృతి సేద్యంపై రైతులు తప్పకుండా అవగాహన పెంచుకోవాలని ప్రిన్సిపల్ సైంటిస్టు డాక్టర్ శ్రీనివాస్ సూచించారు. సోమవారం హయత్‌నగర్‌లోని కృషి విజ్ఞాన కేంద్రం, రంగారెడ్డి జిల్లా ఐసీఏఆర్ సెంట్రల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ డ్రైల్యాండ్ అగ్రికల్చర్ ఆధ్వర్యంలో కేవీకేల ద్వారా ప్రకృతి సేద్యం పథకం కింద ప్రకృతి సేద్యంపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించడం ద్వారా సుస్థిరత దిశగా సహకార విధానం కోసం రైతులు, శాస్త్రవేత్తలు, సంస్థలు పునరాలోచించాల్సిన అవసరముందన్నారు. సమీకృత వ్యవసాయ విధానం, అంతర పంటలు, మిశ్రమ పంటలతో నేల, నీరు, పోషకాలు వంటి సహజ వనరులను పరిరక్షించడం, అధిక నికర రాబడి కోసం నేలలో మల్చ్‌లను ఉపయోగించడం, పంటల వైవిధ్యంపై రైతులకు అవగాహన కల్పించామని తెలిపారు. జీవామృతం, బీజామృతం, దశపర్ణి కషాయ, నీమస్త్రం, బ్రహ్మాస్త్ర, అగ్నిస్త్ర వాల్ పోస్టర్లతో రైతులకు అవగాహన కల్పించి ప్రకృతి సేద్యం ఉత్పత్తుల తయారీని రైతులకు ప్రదర్శించామని, ప్రకృతి సేద్యంలో వ్యవసాయ పనిముట్ల పరిధి, అవకాశాలను వివరించామని వెల్లడించారు. బహుళ లేయర్ కోపింగ్, ప్రకృతి సేద్యం బ్లాక్ కేవీకేలో అంతర పంటలు, వేదికపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ జిల్లాలోని వివిధ గ్రామాలకు చెందిన 65 మంది రైతులకు అవగాహన కల్పించామని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంఎస్ శ్రీకృష్ణ, సీనియర్ సైంటిస్టులు కె.బి.శ్రీధర్, డాక్టర్ మంజునాథ్, డాక్టర్ కేజీకే రెడ్డి, డాక్టర్ సుధీర్, డాక్టర్ విజయకుమార్ పాల్గొన్నారు.

వాసవి మహిళా కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం

తాండూరు, ఫిబ్రవరి 26: శ్రీ వాసవి మహిళా సంఘం తాండూరు శాఖ నూతన కార్యవర్గం (2024-2026) పదవీ ప్రమాణ స్వీకారోత్సవ కార్య క్రమం సోమవారం రాత్రి తాండూరు పట్టణంలోని ఆర్యవైశ్య ఓపెన్ ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. అధ్యక్షురాలు కోట్రిక నాగలక్ష్మి, ఉపాధ్యక్షురాలు గుబ్బ ప్రగతి, ప్రధాన కార్యదర్శి మంకాల్ స్వప్న, సహ కార్యదర్శి తాళ్లపల్లి కవిత, కోశాధికారి సింగంశెట్టి శోభతో పాటు కార్యవర్గ సభ్యులు తమ పదవికి న్యాయం చేస్తామని ప్రమాణం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన ఆర్య వైశ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. తమ నమ్మకాన్ని వమ్ము చేయకుండా రెండు సంవత్సరాల పాటు బాధ్యతతో విధులు నిర్వర్తిస్తామన్నారు. ఆర్యవైశ్య మహిళల అభివృద్ధితో పాటు సమాజంలో మంచి సేవా కార్యక్రమాలను నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, మహిళ సంఘం నేతలు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



మర్పల్లి, ఫిబ్రవరి 26 : మండల కేంద్రంలో బీజేపీ జిల్లా సెక్రటరీ మల్లేశ్‌యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం శివస్వాముల జ్యోతిర్లింగాల పడిపూజను ఘనంగా నిర్వహించారు. మర్పల్లి, బంట్వా రం, కోట్‌పల్లి మండలాలకు చెందిన శివస్వాములు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా శివ నామ స్మరణతో పరిసరాలు మార్మోగాయి. మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి పాల్గొని పూజలు చేశారు. ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలని సూచిం చారు.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియ జేయునది ఏమనగా, Edganpally Village కి చెందిన G. Srinivasulu Goud S/o Anjaneyulu Goud, aged 34 years, Occ: Business, R/o H.No.3-15, Edganpally Village, Rajapur Mandal, Mahabubnagar Dist., - **Applicant / Borrower,** Smt. G. Ashwini W /o G.Srinivasulu Goud, aged 29 years, Occ: House wife, R/o H.No. 3-15, Edganpally Village, Rajapur Mandal, Mahabubnagar Dist., - **Co-Applicant/ Property holder** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ గారికి ఇల్లీ ఆస్తిని తనఖా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేయున్నారు. ఇల్లీ ఆస్తి విషయములో ఎవరైనా ఎలాంటి హక్కుగాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇల్లీ ఆస్తిపై ఎలాంటి అభ్యంత రములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, జడ్చర్ల బ్రాంచ్ వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనఖా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:
Residential house plot No.6, extent 125 Sq.Yards, in Sy.No.207 situated within the limits of Farooqnagar, Shadnagar, Ranga Reddy Dist., **Bounded by: East:** 30 ft. Road, **West:** Sy. No.207, **North:** Plot No.5, **South:** Plot No.7.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

IN THE HIGHCOURT FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
CRP.Nos. 3406 & 3530 OF 2023

Between:
1. D.Krishna Kumar Razaka (died per LR's)
2. D.Anuradha and others
...Petitioners
AND
M.Gyaneshwar and 4 others
Respondents

NOTICE

To:
1. M.Gyaneshwar S/o M.Anjaiah, Aged: Major, Occ: Agriculture, **2.** Prema Bai D/o M.Anjaiah, Aged: Major, Occ:House-hold, **3.** Punyavathi D/o M.Anjaiah, Aged: Major, Occ: House-hold, **4.** Maya Devi D/o M.Anjaiah, Aged: Major, Occ: House-hold, **5.** Saraswathi D/o M.Anjaiah, Aged: Major, Occ: House-hold,
All are R/o Aziznagar Village, Moinabad Mandal, Ranga Reddy District.

Sirs/Madams

Please take notice that my clients Smt. D.Anuradha and others have filed CRP.Nos. 3406 & 3530 of 2023 on the file of Hon'ble High Court for the State of Telangana at Hyderabad, aggrieved by the Order dated 05-09-2023 in I.A. Nos. 407 & 409 of 2022 in O.S. No. 184 of 2006 passed by the Senior Civil Judge, Ranga Reddy District at Chevella, and the Hon'ble High Court, after hearing the arguments, on 02-12-2023, was pleased to issued notice before Admission and further permitted my clients to serve personal notice on you and accordingly my client have taken out personal notice, however, the same has been got returned by all of you. In fact, earlier in the said application, on the very same address, without house number, the notices have been served upon all of you, despite which, all of you were failed to appear, resulting all of you were set-exparte. Therefore, the present notice has been issued, calling upon all of you to appear before the Hon'ble High Court on 01-03-2024 either in person or through advocate to defend the CRP.Nos. 3406 & 3530 of 2023, otherwise, the cases will be decided in your absence, in accordance with law.
Hence this notice.,

Sd/- **C. KUMAR &**
Counsel for the Petitioners
Flat-201, East West Residency, H.No.16-2-738/4/6/1A, Asmanghad, New Malakpet, Hyderabad-500036. **Mobile Nos.9885719212, 9182790238:**
Email: chithralakumarlaw@gmail.com

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319443-All

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/శంకర్‌పల్లి తాండూర్/కొడంగల్ ఇబ్రహీంపట్నం/మహేశ్వరం } 80966 77668 : 80966 77962